# ఎ స్టోరీ ఆఫ్ నో వెకెన్సీ

రచన : శ్రీ జగన్నాథరావు (శ్రీపద్మ)

మధ్యాహ్నం ఒంటిగంట వేళ, ఎండ మండి తీవ్రంగా కాస్తోంది. రోడ్ మీద ఎక్కువగా జన సంచారం లేదు. అప్పటివరకూ ప్రతి ఆఫీసు తిరిగి తిరిగి, గొంతెండి పోయి, ఎదురుగా కనిపించిన కొళాయి దగ్గరకు మంచి నీళ్ళకోసం ఎంతో ఆశతో వెళ్ళాడు పద్మనాభం. తన గొంతుకంటే ముందు, ఆ కొళాయి గొంతే ఆరిపోయిందన్న సంగతి తెలీలేదు పాపం! "హూఁ! కొళాయిలో నీళ్ళు కూడా ఖాళీ" అనుకున్నాడు, నీళ్ళకు కూడా కోటా అన్న సంగతి తెలీక. నిరాశతో నడక ప్రారంభించాడు. ఎండలో తిరగడం వలన ముఖం నల్లబడింది. చెప్పులు లేక కాళ్లు చుర్రుమంటున్నాయి. పరుగులాంటి నడక నడకసాగాడు పద్మనాభం.

ఇప్పటికి సరిగ్గా సంవత్సరంనుంచీ తను వుద్యోగవేట ప్రారంభించాడు. ఏ ఆఫీసులోనైనా వేకన్సీ ఉన్నాయేమోనని భ్రమపడి తిరుగుతాడు తను. కాని ఎక్కడ చూసినా 'నో వేకన్సీ' అన్న బోర్డు మాత్రం కొట్టొచ్చినట్టు వెకిలిగా వ్రేలాడుతూ – ప్రతి నిరుద్యోగికీ అసంతృప్తిని కలిగిస్తోంది. పద్మనాభంకి చదువు తక్కువని అనుకోవలసిన పనిలేదు. టైపు నేర్చుకున్నాడు. ఓ ప్రక్క యింటర్వ్యూలు వస్తూనే వున్నాయి, తను వెడుతూనే వున్నాడు. కాని ఫలితం శూన్యం.

అయినా తన పిచ్చికాని, ఈ రోజుల్లో అంత సులభంగా వుద్యోగాలు దొరుకుతున్నాయా? ఆశ చూపి లేని ఆశయాలు నెరవేరేది. ప్రతిదానికీ లంచం. అది లేనిదే పద్మనాభంలాంటి వాళ్ళకు ఆశయాలు నెరవేరడం కష్టం. డబ్బున్నవాళ్లు నేర్పిన ఈ అలవాటు పరిపాటయిపోయిందందరికీ. పద్మనాభంలాంటి మధ్య తరగతి వాళ్ళు ఎంతమంది మన దేశంలో వున్నారు. "చదువుకున్నా ప్రయోజనం లేకుండాపోయింది" అన్న నిరాశ నిస్పృహలతో మ్రాన్పడి వుంటున్నారు.

పద్మనాభంకి భార్య ఇద్దరు పిల్లలూ వున్నారు. భార్య శారద మళ్ళీ గర్భవతి. అప్పటిలో తనకు ఉద్యోగం దొరక్కపోయినా తల్లి తండ్రీ తనకు పెళ్ళి చేసేసారు ఒక్కగానొక్క కొడుకు కావడంవలన. ఆస్తి లేకపోయినా అంకంత ఇల్లుమాత్రం అప్పజెప్పి తన తల్లి తండ్రీ హాయిగా పరలోకానికి ప్రయాణం కట్టారు.

"అంకంత ఇల్లు వున్నప్పుడు అది అమ్మేసి కొంత డబ్బు తెచ్చి ఎవరొకరి కాళ్ళు పట్టుకుని ఉద్యోగం సంపాదించుకోరాదు. ఏ బెడదా వుండదుకదూ!" అన్న ప్రసక్తి ఎవరైనా తెచ్చినప్పుడు—

"నేనింత చదివిందెందుకు? ఒకరికి లంచమిచ్చి ఉద్యోగం వేయించుకోవడం ఏమిటి. ఎప్పటికైనా నన్ను వెతుక్కుంటూ ఉద్యోగం రావాలి. కాని, నేను మాత్రం ఒకరికి లంచమివ్వను. "ఎందుకియ్యాలి?" అన్న పట్టుదల కలవాడు మన పద్మనాభం. తనతో చదువుకున్న వాళ్ళంతా పెద్ద పెద్ద ఆఫీసర్లయి ఉద్యోగాలు వెలగబెడుతున్నారు. తను మాత్రం ఎప్పటిలాగే ఉద్యోగ వేటలో వుండిపోయాడు.

"కాలం కలిసొస్తే వాళ్ళంతటి వాడ్ని నేను కూడా అవనా?" అనుకుంటాడప్పుడప్పుడూ.

ఉస్సురంటూ ఇంటికి చేరుకున్నాడు పద్మనాభం. భర్త ముఖం చూసి—"మంచినీళ్లు తీసుకురమ్మంటారా" అంది.

"ఏదో తగలేయండి," అన్నాడు కొంచెం చిరాగ్గా.

శారద మంచినీళ్లు తీసుకొచ్చి అందించింది. ఆ చల్లని మంచి నీళ్ళు త్రాగిన తరువాత పోయిన ప్రాణం తిరిగొచ్చినట్టనిపించింది పద్మనాభంకి.

"భోజనానికి లేవండి!" అంది శారద వంటింటివైపు దారితీస్తూ. తరువాత పద్మనాభం కూడా వెళ్ళి భోజనానికి కూర్చున్నాడు.

అన్నంతింటూ అడిగాడు "పిల్లలు భోంచేసేరా" అని.

"ఆఁ భోజనం చేసి గదిలో పడుకున్నారు" అంది శారద.

"మరి నువ్వో" అడిగాడు. లేదన్నట్టు తలూపింది.

"నేనొచ్చేవరకూ కాచుక్కూర్చోవద్దని ఎన్నిసార్లు చెప్పాను నీకు. అసలే నీవు మామూలు మనిషివి కూడా కాదు" అన్నంలో పులుసుపోసుకుంటూ అన్నాడు.

"ముందు మీరు కానివ్వండి! తరవాత తింటానుగా. నేను" అంది శారద.

భోజనం ముగించి హాలు కుర్చీలో అలా మేను వాల్చాడు. తన మనసంతా వికలంగా తయారయింది. ఏది చెయ్యడానికీ ఏమీ పాలుపోవడం లేదు తనకు. మొన్న ఇంటిమీద కొంత డబ్బు తెచ్చాడు. అది కాస్తా అయిపోవస్తోంది. కూర్చుని తింటుంటే కొండలయినా కరిగిపోవచ్చు. 'ఇల్లు అమ్మేసి ఏదయినా బిజినెస్ పెడితే' అన్న ఆలోచన ఒకటి మెరుపులా వచ్చింది. కాని అంతలోనే తమాయించుకున్నాడు. 'ఈ ఇల్లు అమ్మకూడదు. పెద్దల జ్ఞాపకార్థం ఇది వుండాలి. ఈ రోజు కాకపోతే రేపు దొరక్కపోతుందా ఉద్యోగం" అనుకుని వూరుకున్నాడు. తనకి ఎన్నో ఆశలూ ఆశయాలు వున్నాయి. కాని అవి అనుకున్నట్టు నెరవేరొద్దూ. 'నా స్నేహితుల్లా ఆఫీసర్నవుతాను అని అనుకుంటాడు. అలా అనుకోవడమే మిగిలింది తనకు. అలా ఆలోచిస్తూ నిద్రలోకి జారుకున్నాడు.

* * *

పద్మనాభంకి యు.డి. క్లర్కుగా ఉద్యోగం వచ్చింది. అలా క్లర్కుగా పనిచేస్తూ ఆపీసు టెస్టులుకట్టి ఆఫీసరయాడు. తను అనుకున్న ఆశయం నెరవేరినందుకు ఎంతగానో ఆనందపడిపోయాడు. ఇక శారద ఎంతో సంతోషపడిపోయింది.

ఇల్లు విషయంలో చాలా శ్రద్ధ తీసుకున్నాడు. ఎన్నాళ్ళనుంచో పాతబడి నల్లబడి, వున్న లంకంత ఇంటిని పెద్ద బంగళాగా తయారు చేయించాడు. హాలు మధ్య ఒక సోఫా సెట్ అమర్చాడు. ఇంకా పన్ని చట్లు, స్ప్రింగ్ కాట్, డైనింగ్ టేబిలు, ఇక ఒక టేమిటి! రకరకాలుగా యిల్లంతా చక్కగా అందంగా అమర్పించాడు. పద్మనాభంకి ఇపుడు డబ్బంటే కొంచెం వ్యామోహం కూడా కలుగుతోంది. అవును మరి తను ఆఫీసరయాడుకదా! తనకు ఉద్యోగం దొరక్క ఎన్నెన్ని పాట్లు పడ్డాడు. అన్నీ మర్చిపోయి డబ్బంటేనే ప్రాణమయిపోయింది. అదిలేకపోతే మనిషి ఎందుకూ కొరగాడని అభిప్రాయం మనసులో పెట్టుకున్నాడేమో!

ఆ రోజు పద్మనాభంగారు ఆఫీసులో టేబిలు ముందు సీరియస్గా, యింకెంతో హుందాగా కూర్చుని వున్నాడు. ఎందుకంటే ఆ రోజు యింటర్వ్యూ జరుగుతుంది గనక. ఒక్కొక్కరికీ ఇంటర్వ్యూ యథావిధంగా జరిగిపోతోంది. ఆ ఆఫీసులో వున్న కాళీ పోస్టులు రెండు. వచ్చిన వారు రెండొందలపై చిలుకు.

తరువాత ఒక కేండిడేట్ వచ్చాడు. అతని సర్టిఫికెట్లు చూసి అతని ముఖంలోకి ఓసారి చూశాడు ఆఫీసరు. ఆ వచ్చినతను ముందుగానే ముడుపు చెల్లించినట్టుంది.

"టేక్ యువర్ సీట్" అన్నాడు. ఆ వచ్చిన కేండిడేట్ కూర్చున్నాడు ధీమాగా. యింటర్వ్యూ అయిన తరువాత అతను వెళ్ళిపోయాడు.

అందరూ అయిపోయారు. ఆఖరు కేండిడేట్ అప్పారావు స్ప్రింగ్ డోరు తెరచుకుని లోపలికి వచ్చాడు. అతని వాలకం చూస్తేనే తెలుస్తోంది. ఏ దరిద్రపు కొంపలోనో పుట్టిన వాడని. ఆ మాసిన పేంట్ అతుకులు వేసిన షర్టు చూస్తేనే తెలిసొస్తుంది ఎవరికైనా.

"నమస్కారం సార్!" వినయంగా అని, సర్టిఫికెట్ టేబిలు మీదుంచాడు అప్పారావ్.

తల ఎత్తి అతని వంకా సర్టిఫికెట్ల వంకా చూసి ఆశ్చర్యపోయాడు పద్మనాభంగారు.

"ఇంతకుముందు ఎక్కడయినా పని చేసేవా" అడిగారు.

"ఓ ప్రయివేటు కంపెనీలో చేశానుసార్!" అన్నాడు.

"ఊఁ" అని మళ్ళీ తల దించుకున్నాడు మనాఫీసరు పద్మనాభంగారు.

"సార్! మీరు దయతలచి ఈ పోస్టు నాకివ్వండి! మా కుటుంబం అంతా నా ఒక్కడి మీదే ఆధారపడి వుంది. ఈ పోస్టు నాకు వేయించారంటే మీకు నేను జన్మాంతరం ఋణపడి వుంటాను" అన్నాడు అప్పారావు

ప్రార్థనా పూర్వకంగా, ఇంతలో ఫోన్ మ్రోగింది. రిసీవర్ తీసుకున్నాడు ఆఫీసరు.

"హలో!...ఆఁ యస్ స్పీకింగ్. ఓహో మీరా. ఏమిటి విశేషం? ఏమిటి మీ తమ్ముడు కాదు మరిది తోడల్లుడు తమ్ముడు ఇంటర్వ్యూకి వచ్చాడా? మరా విషయం ముందుగా ఎందుకు చెప్పలేదు. మీవాడు సెలెక్టవుతున్నాడా? గిరీశమా అలాగే లెండి చూస్తాను" అని ఫోన్ పెట్టేసారు. అవతలనుంచి ఏమన్నారో ఏమో? మనాఫీసరుగారికి చాటంతట ముఖం అయింది.

"సార్ మీ కాళ్ళు పట్టుకుంటాను. నాయందు కొంచెం దయ చూపండి! మీ మేలు జన్మజన్మలకీ మరచిపోను" అన్నాడప్పారావ్ బ్రతిమలాడుతున్నట్టుగా.

"మిస్టరప్పారావ్! నీ చాకచక్యం నా దగ్గర చూపించకు, నువ్వు వచ్చిన పనయింది యిక నువ్వెళ్ళొచ్చు" అన్నాడు ఆఫీసరు పద్మనాభంగారు.

"సార్! అలా అనకండి సార్! ఒకప్పుడు మీరు కూడా నాలాగే ఎన్నో పాట్లు పడి పైకి వచ్చినవారు. నాలాంటి వాడి మీద కొంచెం జాలి చూపండిసార్!"

"యూ ప్లీజ్! షటప్ అండ్ గెటవుట్" అన్నా డాఫీసర్ సీరియస్‌గా.

"వెళతానుసార్! కాని ఒకటి మాత్రం గుర్తుంచుకోండి! మానవతను అర్థం చేసుకోలేని మీలాంటి మానవత్వం లేని మనుషులు ఈ దేశంలో కోకొల్లలుగా వున్నారు. అడుగడుగునా లంచం అనేదానికి లాంచనం పేరు పెట్టి డబ్బు గుంజుతున్నారు. డబ్బున్న వాళ్లు ఇచ్చుకోగలరు, నాలాంటి వాళ్ళ పరిస్థితి ఏమిటి? మీరిలా లంచాలు మెక్కబట్టే దేశంలో నాలాంటి నిరుద్యోగులు ఎంతోమంది రోడ్లంట పడి బికార్లుగా తిరుగుతున్నారు. దానికి కారణం ఎవరు? మీరు. లంచాల పేరుతో ఉద్యోగాలు దొరకక ఇంటిల్లిపాది కష్టాలలో సతమతమయ్యే నాలాంటి మధ్య తరగతి వాళ్ళ గతి ఏమిటి? వాళ్ళ డిగ్రీలు ఏం చేసుకోవాలి? ఆకలి బాధతో అలమటించి ఆఖరుకు ఈ మర్త్యలోకాన్ని విడిచిపోయిన తరువాత వారితో పాటు అధోగతిలో తగలడి పోవడమేనా తప్పేది" గద్గదకంఠంతో అన్నాడు అప్పారావు ఆవేశంగా. ఆఫీసరు క్షణంసేపు నిశ్చేష్టుడయ్యాడు.

"అయినా యూ గెటవుట్" అన్నాడు విసుగ్గా కోపంగా. అప్పారావు బయటకు వెళ్ళిపోయాడు.

పద్మనాభంకి గుండె దడపట్టుకుంది. అప్పారావు అన్నమాటలే తన గుండెను చీల్చుతున్నాయి. ఒకప్పుడు తను కూడా ఎన్నిపాట్లు పడ్డాడు. అడుగడుగునా తన లాంటి లంచం మెక్కే వాళ్ళు ఎంతమందని తను చూడలేదు. ఒకసారి తను ఇంటర్వ్యూకి వెళ్ళినప్పుడు తనతో చదువుకున్న స్నేహితుడే డబ్బుకోసం ఆశించాడే. అలాంటప్పుడు తను ఆశించడంలో తప్పేముంది.

అయినా తనకెందుకీ డబ్బు పిచ్చి ఎవరో గడ్డి తిన్నారని తను కూడా ఎందుకు తినాలి?

అంతలో ఆఫీసుబాయ్ కాఫీ పట్టుకుని లోపలికి వచ్చాడు. "కాఫీ సార్!"

"అక్కడ పెట్టి వెళ్ళు."

కాఫీ టేబిలు మీద వుంచి వెళ్ళిపోయాడు బాయ్. కాఫీ ముగించి సిగరెట్ వెలిగించాడు. ఒకటి కాదు రెండు కాదు, వరసగా అరడజను కాల్చాడు. తన మైండు ఏమీ పని చేయడంలేదు. మాటి మాటికీ అప్పారావు అన్న మాటలే చెవులో రణగొణ పెడుతున్నాయి. కాసేపు పోయిన తరువాత ఫోన్‌లో ఇంత క్రితం తనకు ఫోన్ చేసిన ఆయనకు ఏదో చెప్పి, అవతలనుంచి ఏమంటున్నారో అని వినకుండా ఫోన్ పెట్టేసాడు. ఇంత ముందు తనతో వాదించిన కేండిడేట్ అప్పారావుకి ఆ పోస్టు చేయదలచుకున్నాడు. తను ఆఫీసరయినందుకు ఈ ఒక్క పనైనా చేస్తేగాని, తన మనసుకు శాంతి వుండదు.

మళ్ళీ ఫోన్ మ్రోగింది, రిసీవరందుకున్నాడు యాంత్రికంగా "హలో!" అన్నాడు జారిపోయిన కంఠంతో అవతల నుంచి ఇలా వస్తున్నాయి మాటలు.

"ఏమండీ! మీకు ఉద్యోగం చెయ్యాలని లేదా?"

"ఏం ఎందుకని."

"ఎందుకనా! ఇందాక మావాడి విషయమై మీతో

చెబితే అలాగే చూస్తాను అన్నారు. అంతలోనే లాభం లేదంటున్నారు. ఏమిటి మీ వుద్దేశ్యం. మీకు లంచమంటే అంత వ్యామోహమా? ఆ అడిగేదేదో ముందుగా ఇంత అవుతుందని అడిగితే ఇచ్చే వాళ్ళంగా. నేను తలుచుకుంటే మీ బ్రతుకేమవుతుందో ఆలోచించండి'' అని అవతలనుంచి బెదిరింపు వినబడింది. ఆఫీసరు పద్మనాభం ఆ మాటలకు నిర్ఘాంతపోయాడు. నోట మాట పెగల్లేదు. అయినా తను ఆఫీసరు. అందుకే తమాయించుకున్నాడు.

"నా వల్ల సాధ్యం కాదండి'' అని చెప్పేసాడు.

"సరే ఎందుకు సాధ్యం కాదో చూస్తాను'' అని అవతలనుంచి ఇంకా ఏదేదో అంటున్నారు. వినకుండా ఫోన్ పెట్టేసాడు పద్మనాభం. అతని మనసంతా చికాగ్గా తయారయింది. విసుగ్గా యింటికి బయలుదేరాడు.

* * *

ఆ రోజు మామూలుగా ఆఫీసునుంచి యింటికి వచ్చాడు పద్మనాభం. ఇంట్లో చాలా మంది ఆడవాళ్ళు అటూ ఇటూ పచార్లు చేస్తున్నారు. అందరి ముఖాల్లో ఆత్రుత కనబడుతోంది. 'ఏమిటా' అనుకుంటూ ఆదుర్దాగా ఇంట్లో ప్రవేశించాడు. దిక్కు మోహాలు వేసుకుని వున్న పిల్లలు పద్మనాభం రావడం చూసి వెళ్ళి కాళ్ళను చుట్టేసారు. పరిస్థితి అంతా అర్థమయింది పద్మనాభంకి. వెంటనే నర్సింగ్ హోమ్‌కి ఫోన్ చేసి లేడీ డాక్టర్‌ను రప్పించాడు.

శారదకు అతికష్టమ్మీద డెలివరీ అయింది. మగ బిడ్డను కని ఆమె శాశ్వతంగా కన్ను మూసింది. ఇలాంటి సంఘటన తనకు ఎదురయినందుకు మానసికంగా కుమిలి పోయాడు పద్మనాభం.

ఆ రోజే తన ఉద్యోగానికి వూస్టింగ్ కూడా వచ్చింది. 'లంచాలు తీసుకుంటున్నారని రుజువయింది. అందుకే మీపై యిలాంటి చర్య తీసుకున్నాం. ఇందుకు తగిన ఆధారాలన్నీ మా దగ్గర వున్నాయి' అని వెకిలిగా తనను వెక్కిరిస్తూ వచ్చింది. ఓ ప్రక్క భార్య చనిపోయిందని క్రుంగిపోతుంటే ఒక ప్రక్క ఉద్యోగం గతం నాస్తి అయింది. ఆ క్షణాన తను కూడా చనిపోవాలని వెర్రి ఆలోచన వచ్చింది. కాని తను కూడా చనిపోతే పిల్లల గతి ఏం కాను. అనుకుని కుర్చీలో కూలబడిపోయాడు. దుఃఖం ఒక్కసారిగా కట్టలు తెంచుకుంది.

* * *

"ఏమిటండి! మీకు మీరే కన్నీరు కారుస్తున్నారు. ఏం జరిగింది'' ఆదుర్దాగా పద్మనాభాన్ని తట్టి లేపుతూ అంది శారద. పద్మనాభం కళ్ళు తెరచి చూసాడు. "శారద!...నువ్వు. నువ్వు'' అంటూ అంటూ ఏదో అనబోయాడు.

"అఁ నేనేనండి'' అంది శారద. పద్మనాభం లేచి కూర్చున్నాడు. "ఓస్ ఇదంతా వట్టి కలేనా'' అన్నాడు.

"పగటి కలలు కంటున్నారన్నమాట. ఏమిటోనని నేనుహడలి చచ్చాను'' అంది శారద.

"నువు నిజంగా నా కల్లో చ-'' అంటూ చెప్పాడు.

"ఇకా చాల్లెండి! లేవండి'' అంది శారద.

ఆసాయంత్రం పోస్టులో ఒక ఇంటర్వ్యూ వచ్చింది మెరుపులా పద్మనాభంకి. ఏం చేస్తాడు తప్పుతుందా ఏది తప్పినా తనకీ యింటర్వ్యూల బెడద తప్పదు. అందుకే ఆ మరుచటి రోజు వెళ్ళి వచ్చాడు.

"ఏమండీ! ఏమయింది యింటర్వ్యూ'' అడిగింది శారద ఇంటికి రాగానే.

"ఏమవుతుంది మామూలే. మనకు అన్నీ వున్నాయి అయిదో తనం తక్కువ.'' అన్నాడు. "అంటే'' అంది.

"అంటే లంచం అన్నమాట ఈ లంచం లేనిదే మనం ఎన్ని పాట్లు పడినా అఖరుకు మిగిలేది నిరాశే''

"ఏమండి! మీరేమీ అనుకోనంటే ఒకటి చెప్తాను.''

"ఇందులో అనుకోవలసింది ఏముంది చెప్పు.''

"ఏమీ లేదండీ! ఈ ఇల్లు ఎవరికైనా సగం పోర్షన్ అమ్మేసి, ఎలాగోలా ఉద్యోగం సంపాదించండి!''

"డియర్ శ్రీమతిగారు! మీరు చెప్పింది బాగానే వుంది. కాని, నా వుద్దేశ్యం అది కాదు. మీరన్నట్టుగా




## "చదువు-సంస్కారం"

లోకంలో చదువుకున్న వారు ఎంతోమంది. కాని సంస్కారవంతులు కొందరే. చదువుకున్న వారంతా సంస్కారవంతులు కారు. సంస్కారవంతులందరూ చదువుకున్న వారు కానక్కరలేదు. చదువు-సంస్కారాలు మానవ జీవితంలో, ముఖ్యంగా డబ్బు లోకాన్ని పరిపాలించే నేటి సమాజంలో - ఏలాంటి పరిణామాలు పొందుతున్నదీ, ఎలాంటి పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తున్నదీ అదే ఈ చిత్రకథకు యితివృత్తం. చదువుకొక పాత్ర, సంస్కారానికొక పాత్ర, చదువు సంస్కారాల సంఘర్షణలో వాటి విలువను సంఘానికి చాటిచెప్పే మరొక పాత్ర, యివీ ముఖ్య పాత్రలు. ఈ పాత్రల స్వభావాలతో అల్లబడి - యితివృత్తాన్ని సూటిగా, ఘాటుగా యిమిడింపజేశారు కథకులూ, దర్శకులూ అయిన రాజశ్రీగారు.

జీవితం విలువైనది. అది జీవించదలుచుకున్న వారికి. అలాగే చదువు-సంస్కారాలు విలువైనవి. అవి పాటించి సంఘ శ్రేయస్సు గుర్తించేవారికి. ఒక వ్యక్తి నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తే కాస్తయినా సమాజానికి కీడు జరగడం ఎంత సంభవమో, సమాజం నిర్లక్ష్యంగా చూస్తే ఒక వ్యక్తి పతనం కావడం అదేవిధంగా సంభవం.

వ్యక్తి సమాజంకోసం, సమాజం వ్యక్తి కోసం - అనే ఈ చిత్ర కథలో నినాదం. నిర్మాత శ్రీ కె. రాఘవ నిర్మించిన ఈ వర్ణచిత్రంలో గుమ్మడి, సత్యనారాయణ, రంగనాథ్, గిరిబాబు, గోకిన రామారావు, కె. కె. శర్మ, చిట్టిబాబు, శుభ, మమత, సునందాభార్గవి, మంజు భార్గవి, గిరిజారాణి, జయవిజయ మున్నగు నటీనటులందరూ నటించారు. ఈ చిత్రానికి కథ, స్క్రిన్ ప్లే, మాటలు, పాటలు, దర్శకత్వం: రాజశ్రీ నిర్వహించారు. సంగీతం: రమేష్ నాయుడు. ప్రెస్ రిలేషన్స్: శ్రీకృష్ణ.

* * *

## "అన్నదమ్ముల కథ"

సత్యానికి కట్టుబడి రాచబాటన పయనించిన ఇంజనీరు సత్యంకు - అడ్డదారి నడచిన, అల్పుడైన తన తమ్ముని మూలంగా కష్టాలు ఎదురయ్యాయి. విధిలేక అపనిందలు కూడా భరించవలసిన వచ్చింది. గౌరవంగా చేస్తున్న ఉద్యోగం కాస్త ఊడిపోయింది. తన ఇంటిలో కష్టాలు ఎలా వున్నా చేసిన అప్పులు తీర్చాల్సిన తేదీ రాగానే తల్లడిల్లిపోయిన సత్యంకు తన భార్య జయ చేతిగాజులు తీసి యిచ్చి, అప్పు తీర్చమని చెప్పింది. పచ్చని సంసారంలో ఎదురైన కష్టాలను-వారిరువురూ మాట్లాడుకునే మాటలను, సమయానికి అక్కడకు వచ్చి బయటనుంచుని వింటూండిన పాలవాడు గోపాలం మనసు కరిగిపోయింది. అతడి కళ్లు చెమ్మగిల్లాయి. బయటకు రాబోతున్న సత్యానికి కళ్లు తుడుచుకుంటున్న పాలవాడు కనిపించగానే గుండె గతుక్కుమంది. 'ఓ గోపాలమా?' అంటూ అతనికేసి చూశాడు ఆశ్చర్యంగా.

నెల పాల బాకీకోసం వచ్చి వుంటాడని తలచిన జయ 'ఏమిటి గోపాలం డబ్బుకోసం వచ్చావా?' అన్నాడు దీనంగా. ఆ మాటలకు గోపాలం అదిరిపడి, కళ్ళు తడి తుడుచుకుంటూ 'నేనడగలేదండీ' అన్నాడు వినయంగా. ఆదోలా వున్న అతన్ని చూసి 'ఏమిటలా ఉన్నావ్?' అంది జయ. ఆమె మాటకు సమాధానం ఏమని చెప్పాలో తెలియక, తన జేబులోనుంచి కొంత పైకము తీసి 'సురండీ...ఇది మీ దగ్గరుంచండి...' అంటూ సత్యం చేతిలో పెట్టాడు గోపాలం. తన చేతిలో పెట్టిన డబ్బును చూసి ఆశ్చర్యపోయిన సత్యం 'ఈ డబ్బులు

---

సంగం పౌర్ణమికి బిజినెస్ పెడదామని సంకల్పించాం. ఏమంటారు శ్రీమతిగారు!" అన్నాడు పద్మనాభం నవ్వుతూ.

"మీతో నేనూ ఏకీభవిస్తున్నాను, అంటాను" అంది శారద కూడా నవ్వుతూ.